# India-Japan Consultations on Disarmament, Non-Proliferation and Export Control

February 17, 2021

## నిరాయుధీకరణ, ఆయుధాల వ్యాప్తి నిరోధం (నాన్-ప్రొలిఫరేషన్) మరియు ఎగుమతి నియంత్రణపై భారత్-జపాన్ సంప్రదింపులు

ఫిబ్రవరి 17, 2021

నిరాయుధీకరణ, ఆయుధాల వ్యాప్తి నిరోధం మరియు ఎగుమతి నియంత్రణపై భారత్-జపాన్ మధ్య 9వ విడత సంప్రదింపులు వర్చువల్ పద్ధతిలో 17 ఫిబ్రవరి 2021న జరిగాయి. అణు, రసాయన, జీవ సంబంధ నిరాయుధీకరణ మరియు ఆయుధాల వ్యాప్తి నిరోధం, సాంప్రదాయ ఆయుదాలు, అంతరిక్ష భద్రత మరియు ఎగుమతి నియంత్రణ రంగాల్లో పరస్పర ప్రయోజనం కలిగిన విస్తృత స్థాయి సమకాలీన అంశాలపై ఇరు పక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి. భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక మరియు ప్రపంచ భాగస్వామ్యానికి దోహదం చేస్తున్న ఆయుధాల వ్యాప్తి నిరోధం మరియు నిరాయుధీకరణ అంశాలపై పరస్పర అవగాహన అలాగే దీన్ని పెంపొందించుకోవడం కోసం చర్చల ప్రాధాన్యాన్ని ఇరు పక్షాలు గుర్తించాయి.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 17, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.